Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | 06 శుక్రవారం డిసెంబర్ 2024 | సంపుటి :2 | సంచిక: 74 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-






## డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో

# తెలంగాణ ముందంజ

## ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్

- హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్
- తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం
- గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం
- సీఎం రేవంత్ నివాసంలో కంపెనీ ప్రతినిధి బృందం భేటీ
- గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉంది
- ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి
- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2లో

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం

డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

**ముంబై, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):** ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి.



2లో

# మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..

- మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్
- హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం



2లో

కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి

# మాట్లాడాలి

ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు

మంత్రి కొండా సురేఖ ఆగ్రహం



2లో

# ప్రజలకు చట్టాలంటే భయం లేదు..

- నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



2లో

# ప్రయాణికులకు తీపికబురు చెప్పిన రైల్వే

జనరల్ బోగీలను పెంచనున్న సౌత్ సెంట్రల్ రైల్వే

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):** ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు.

2లో

# జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు




# ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం

**హైదరాబాద్, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):** బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.



2లో

# షిండే శకం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు

**ముంబై, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):** ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు.



మొదటి పేజీ తరువాయి

# షిండే శఖం ముగిసింది..

ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రయాణికులకు తీపికబురు చెప్పిన రైల్వే

అవి కూడా ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఎల్.హెచ్.బి కోచ్ లు ఉంటాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. జోన్ పరిధిలోని 21 జతల రైళ్లకు అదనగా 80 ఎల్.హెచ్.బి బోగీలను అందుబాటులోకి తీసుకొస్తామన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు.

రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల రూపం కూడా మారబోతున్నది. ఇన్నాళ్లు రైళ్లలో పాతకాలం నాటి సాధారణ బోగీలే ఉన్నాయి. చాలా రైళ్లలో రెండే బోగీలు ఉండటంతో పేద ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దాని కారణంగా జనరల్ బోగీల సంఖ్యను పెంచేందుకు రైల్వేబోర్డు కార్యాచరణ ప్రారంభించింది. కొత్తగా వస్తున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బి పరిజ్ఞానంతో తయారుచేసినవి ప్రవేశ పెడుతున్నారు. పాత తరం ఐసీఎఫ్ బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బి బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటాయి. ఇందులో ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు సైతం తక్కువ నష్టం ఉంటుందంటున్న రైల్వే అధికారులు. ఏసీ, స్లీపర్ క్లాస్ లలో మాత్రమే ఎల్.హెచ్.బి బోగీలను రైల్వే శాఖ ప్రవేశపెడుతూ వచ్చింది. కానీ తాజాగా ఇప్పుడు జనరల్ క్లాస్ లలో ఎల్.హెచ్.బి కోచ్ లను అందుబాటులోకి ఇస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఎల్.హెచ్.బి కోచ్లను 66 కోచ్లను ప్రవేశపెట్టారు. గౌతమి, దక్షిణ్, నారాయణాద్రి తదితర ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి జనరల్ కోచ్ లు వచ్చాయి. రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి బోగీలను దశలవారీగా జత చేస్తోందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఫలితంగా రోజూ అదనంగా 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. సాధారణ ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

రాంచి, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):

జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

# కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

## సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు

## యూపీఎస్సీ, ఎస్ఎస్సీ ద్వారా నియామకాలు

## ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు సత్వర చర్యలు

## రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):

కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడించారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే.. అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అందులో అత్యధికంగా సీఆర్‌పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ . ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రతతో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటి ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఠ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మా నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం..

హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %-% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

మొదటి పేజీ తరువాయి

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్దతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

# ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

## ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రజలకు చట్టాలంటే భయం లేదు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 5(తెలంగాణ వీణ):

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

తెలంగాణ వీణ

తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# ఓయూలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు - వలిగొండ నరసింహ..

తెలంగాణ వీణ/ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ ,తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ ఫౌండర్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సి శాశ్వత ఆహ్వానితులు, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ నరసింహ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే నాటి సీమాంధ్ర నాయకులు పై పోరాటం చేస్తూనే ,తెలంగాణ ఇవ్వాల్సిన ఆవశ్యకత గురించి నాటి యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి ని , ప్రధాని మన్మోహన్ సింగ్ నీ ఒప్పించడంలో కీలకపాత్ర వహించాడు అని గుర్తు చేసుకున్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రూపశిల్పిగా , కెసిఆర్ కుటుంబ నియంతృత్వ పాలనపై పోరాటం చేసి కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పాటు లో కీలక భూమిక పోషించి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరోగ్యశాఖని అన్ని వర్గాలకు అందేల ఆరోగ్యశ్రీ పరిమితి పరిధి పెంపుదల, ఆరోగ్య శాఖ లో ఉద్యోగ నియామకాలు, మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు ఆరోగ్యశాఖలో చేపట్టారని అన్నారు. దామోదర రాజనర్సింహ గారు , ఓయూ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వేదాంథ్ మౌర్య, మామిడాల రవికుమార్, పల్లె అర్జున్, శంకర్ యాదవ్, అభిలాష్, అనిల్, రిత్విక్ ,నకిరేకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఆఖరి రోజు సహస్ర లింగార్చన మరియు సత్యనారాయణ స్వామి వ్రతము..

తెలంగాణ వీణ/నాచారం:



గోదావరిఖనిలో జరిగిన కార్తీక మాసం ఆఖరి రోజు సహస్ర లింగార్చన మరియు సత్యనారాయణ స్వామి వ్రతము మార్కండేయ కాలనీ శివానగర్లో యనమండ్ర శివప్రసాద్ శర్మ గారి గృహమునందు బెల్ల కాస అపార్ట్మెంట్ లో నిర్వహించడం జరిగినది. ఉదయం 5 గం॥ నుండి సాయంత్రం 8 గం॥ వరకు ఈ కార్యక్రమాలు జరిగినవి. బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర సహాయ కార్యదర్శి పురోహితులు శ్రీ భువనగిరి సందీప్ శర్మ ఆధ్వర్యంలో తన బ్రాహ్మణ మిత్రులతో కలిసి ఈ కార్యక్రమాన్ని జరిపించినారు. వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లోజుల నవీన్ శర్మ , గోదావరిఖని డివిజన్ యనమండ్ర పవన్ కుమార్ శర్మ , మరియు హైదరాబాద్ నుండి శివకుమార్ శర్మ , యశ్వంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.








# విజయపథంలో రేవంత్ ప్రజాపాలన -ఆదం సంతోష్కుమార్.





తెలంగాణ వీణ/తార్నాక:

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం లాలాపేటలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్(కంటెస్టెడ్ ఎమ్మెల్యే) ఆదం సంతోష్ కుమార్ ముఖ్యతిథిగా హాజరై మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో ఏడాది ప్రజాపాలన విజయపథంలో నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ఏర్పాటై సంవత్సరం కావస్తుందన్నారు. ఏడాది ప్రజాపాలన విజయాలను ప్రజలకు వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి పథకంతో ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ 500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో హస్తం పేద ప్రజల నేస్తంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో దాదాపు 50 వేల ఉద్యోగాల భర్తీ, రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా నియోజక వర్గం ప్రజలకు నిత్యం అండగా ఉంటామన్నారు. ఎన్నికలప్పుడు పని చేసే వారికే పట్టం కట్టాలనీ ఆదం సంతోష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలు అర్థం కాని వారిని గెలిపించినా ఏలాంటి ప్రయోజనం ఉండదన్నారు. తార్నాక డివిజన్ అధ్యక్షుడు నేతికార్ బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపిసిసి కార్యదర్శి జీడి అమర్నాథ్ గౌడ్,తార్నాక డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్, వాజిద్, దరువు ఎల్లన్న, రవి, ఛక్రం, సందీప్, శేఖర్, కిషోర్, చింతల్ కిట్టు, బాబా అశోక్, తదితరులున్నారు.

# డాక్టర్ ఎం. చన్నా రెడ్డి 28వ వర్ధంతి..

## ఆరోహి బ్లడ్ బ్యాంక్ తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ, బ్లడ్ బ్యాంక్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

తెలంగాణ వీణ/తార్నాక:

డాక్టర్ ఎం. చన్నా రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా, డాక్టర్ ఎం. చన్నా రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోహి బ్లడ్ బ్యాంక్ %ు% తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ, బ్లడ్ బ్యాంక్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. హిమోగ్లోబిన్ కౌంట్లో లోపం కారణంగా తలసేమియా బాధిత పిల్లలకు ప్రతి 2-3 వారాలకు రక్తం అవసరం మరియు 1000 మంది పిల్లలకు రక్తదానం ద్వారా మద్దతు అవసరం. ప్రతి సంవత్సరం 100 మంది దాతలు రక్తదానం చేయడంతో ఈ శిబిరం గత కొన్నేళ్లుగా ఇక్కడ నిర్వహించబడుతోంది.శ్రీ కృష్ణ రెడ్డి ట్రస్ట్ కోసం రక్తదాన శిబిరాన్ని సమన్వయం చేస్తున్నారు, ఇందులో శ్రీమతి వసుధా దేవి, శ్రీ సుదర్శన్ రెడ్డి, నిర్వాణ, కావ్య, శ్రీమతి సావిత్రి, శ్రీ రవీందర్ రెడ్డి మరియు పలువురు సీనియర్ నాయకులు, అనుచరులు పాల్గొంటారు. %ు% డాక్టర్ ఎం. చన్నా రెడ్డి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. బృందాలతో పాటు బ్లడ్ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు.రాజమాత ఫౌండేషన్, ఉదయ్, మనోజ్, స్ట్రీట్ కాజ్ ఎన్ జి ఓ, వైష్ణవి కొంపెల్ల,చరణ్ సాయి రెడ్డి, ప్రభవ్, కేయం ఐ టి, వీరయ్య మరియు మరెన్నో దాతలు మరియు వాలంటీర్లకు ధన్యవాదాలు.




# బొమ్మ మహేష్ ను కలిసిన కవి కాల్వ మల్లయ్య

తెలంగాణా వీణా హైదరాబాద్

గత యాభై సంవత్సరాల నుండి ఎన్నో పుస్తకాలు రాసిన ప్రముఖ కవి కాల్వ మల్లయ్య గాంధీ భవన్ లో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన రాసిన గుమ్మే పుస్తకాన్ని మహేష్ కు అందజేశారు.బాషా సాహిత్య సంస్కృతిక సంబంధ నామినేటెడ్ పోస్ట్ ను కేటాయించాలని కొరగా సానుకులంగ స్పందించ్జిన మహేష్ సి .ఎమ్ రేవంత్ రెడ్డి తో మాట్లాడి పోస్ట్ ను , కేటా యించె ప్రయత్నం చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ,సందర్భంగా కాల్వ మల్లయ్య విలేకరుల తో మాట్లా డారు. భారత రాజకీయాలు కాంగ్రెస్ పై రాసిన పుస్తకం తో పాటు భారత రాజకీయాలు పునాత్మక మార్పులు అంబేద్కర్, నెహ్రూ. ఇండియా. విశ్వమంటే బోధి సాటు డే. బుక్కు కల్చర్, పుస్తకాలతో పాటు 30వెల పెజీల తో కూడిన పుస్తకాలను ,1972 నుండి రచిస్తునామని, తెలుగు విశ్వ విద్యాలయం , నెష్న ల లెబరిచర్ జషువా రవిషాస్త్రి కాళోజి సహృదయ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల తో పాటు వందకు పైగా అవార్డులు ఉత్తమ అవార్డులు జాతీయ అంతర్జాతీయ



అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు.పెద్ద పల్లి జిల్లా జూల పల్లి మండలం తెల్లు కుంట గ్రామంలో జన్మించిన కాల్వ మల్లయ్య వయసు మించి పోతున్నా కవిగా గొప్ప పేరు ప్రఖ్యాతి లో వెన్నతో పెట్టిన విద్యే.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సంద్రుగు శ్రీకాంత్

తెలంగాణ వీణ, డిసెంబర్ 5

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో చెంది భారతి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్. 75/.కిలోల బియ్యం.అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్.చేగుంట వెంకట్. ఇబ్రహీంపూర్. గ్రామ అధ్యక్షుడు బెదరమైన స్వామి. ఉపాధ్యక్షుడు దోరగొల్ల.పోచయ్య.ముదిరాజ్ అధ్యక్షుడు అక్కల మహేష్. ప్రభాకర్ రెడ్డి. ముప్పిడి రమేష్.నీల బిక్షపతి. చేనేలా నాగులు. ఎగ్గడి నరసయ్య.ఫకీర్ సాదుల్.సత్తయ్య.వెంకటి. శివయ్య మల్లయ్య. ప్రవీణ్. చెంది సాయి. పోచయ్య. తదితరులు పాల్గొన్నారు



# మల్లాపూర్ ఐదవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా జయంత్ గౌడ్

తెలంగాణ వీణ, నాచారం....

మల్లాపూర్ ఐదవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మెరుపులు జయంత్ గౌడ్ 268 ఓట్ల అధిక మెజారిటీతో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జయంత్ గౌడ్ మాట్లాడుతూ.నాకు ఓటు వేసిన ప్రతి ఒకరికి పేరు పేరు ధన్యవాదములు తెలుపుతున్నానని చెప్పారు. నా గెలుపు కి కృషి చేసిన పార్టీ నాయకులకి,మిత్రులకు సోదరులందరికి రుణపడి ఉంటా అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,మెరుపుల బాలరాజు గౌడ్,రూపేందర్ రెడ్డి,గడ్డం వినేష్ యాదవ్, రాంపల్లి సాయి, మధు యాదవ్, టిల్లు గౌడ్, వినోద్ యాదవ్, వర్మ, ప్రణీత్, అఖిల్ తదితరులు పాలుగోన్నారు.



తెలంగాణ వీణ



# హైదరాబాద్

## అయ్యప్ప మహా పడి పూజ..

### ముఖ్య అతిథి గా బోర్డ్

### మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములు శారీరక మానసికంగా పవిత్రంగా ఉంటారని, మండలం రోజులు అకుంఠిత దీక్షతో పూజలు నిర్వహిస్తారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి కడక్ పుర లోని మార్గ శశి గురుస్వామి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో గురువారం 16 వ మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప స్వామి పూజకు జంపన ప్రతాప్ తో పాటు అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. అయ్యప్ప స్వామి ని స్మరిస్తూ భజనలు, కీర్తనలు పాటలు పాడారు. స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి 18 పడి మెట్లకు పూజలు చేసారు. శశి స్వామి కుటుంబ సభ్యులు జంపన ప్రతాప్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మణికంఠ. శ్రీకాంత్. మాధవ్. శేఖర్. శ్రీధర్. వరప్రసాద్. సతీష్. రాము. చరణ్ పాల్గొన్నారు.



## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులకు మండల్ యూత్ అధ్యక్షులకు శాలువాతో సత్కరించిన బోనాల కాంగ్రెస్ కమిటీ

**తెలంగాణ వీణ, చేగుంట , డిసెంబర్ 5**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రాష్ట్ర యూత్ ఎలక్షన్ గత మూడు నెలల క్రితం ఎన్నికల నిర్వహించారు, దుబ్బాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులుగా నామినేషన్ వేసిన, వడియారం గ్రామంలో చెందిన, సయ్యద్ హుస్సామ్ మొద్దిన్. బుధవారం ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా నియమితులయ్యారు, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా మోహన్ నాయక్ విజయం సాధించారు,నాడు చేగుంట ఆర్ ఎన్ డి గెస్ట్ హౌస్ లో, బోనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ,దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్



అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి హుస్సేన్ అన్నకి అలాగే చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి మోహన్ కి బోనాల కాంగ్రెస్ కార్యకర్తలు శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్, ట్రెజర్ బాల్ రెడ్డి, బోనాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, రమేష్, ఉపాధ్యక్షుడు సంతోష్, యువజన నాయకులు సంతోష్ యాదవ్, మద్దూరి రాజు, తదితరులు పాల్గొన్నారు,

## అల్లు అర్జున్ పై కేసు నమోదు చేయాలి....

### రేవతి కుటుంబానికి 2కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి...ఏఐవైఎఫ్

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్


**తెలంగాణవీణ,హైదరాబాద్ :**

పుష్ప- 2 ప్రీమియర్ బెనిఫిట్ షో ప్రదర్శన సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతరహిత్యంగా వ్యవహరించడం వలన ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని సంధ్య సినిమా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ, ఆమె కుమారుడు ప్రాణాలు కోల్పోయారని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు డిమాండ్ చేశారు రేవతి, ఆమె కుమారుడు మృతికి కారణమైన అల్లు అర్జున్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అల్లుఅర్జున్ పై అభిమానంతో థియేటర్ కు వచ్చిన ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయిందన్నారు. భారీ స్థాయిలో అభిమానులు ప్రీమియర్ షోకు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అల్లుఅర్జున్ అండ్ మూవీ టీమ్, సదరు సంధ్య థియేటర్ యాజమాన్యం దానికి భిన్నంగా వ్యవహరించారని, తొక్కిసలాట జరిగి రెండు నిండు ప్రాణాలు పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారన్నారు. రేవతి ఆమె కుమారుది మృతికి కారణమైన అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప 2 సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

కవుటూరు వెంకటరమణ, పద్మజ దంపతుల కూతురు లాస్య కు వెంకట్ సుషేన్ తో వివాహం గురువారం హైదరబాదులోని జలవిహార్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు జూపూడి లీల, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వారి బందు మిత్రులు మరియు కుటుంబ సబ్యులు అధిక సంఖ్యలొ పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు.



## ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా కంటాటా క్రిస్మస్ వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కంటాటా క్రిస్మస్ వేడుకలు ఓయూ క్రిస్టియన్ విద్యార్థులు,జేఏసి గడ్డం అశోక్, ప్రొఫెసర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్, తెలంగాణ ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటాటా క్రిస్టియన్ సంస్థ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదిన పురస్కరించుకొని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద పది సంవత్సరాలు తర్వాత ఇలాంటి పెద్ద కార్యక్రమం మొదటిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.









## దేవాలయాల పై రాజకీయం తగదు..

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ తాడ్ బండ్ హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం జరిగే కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయని గురువారం పాత్రికేయుల సమావేశంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని కొంతమంది వ్యక్తులు చేస్తున్న ప్రచారాన్ని భక్తులు నమ్మకూడదని ఆయన తెలిపారు. ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న సాంప్రదాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందని వెల్లడించారు. అనంతరం కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ మాట్లాడుతూ హనుమాన్ దేవాలయంలో శనివారం జరిగే పూజలకు ఎలాంటి ఆటంకం లేకుండా బాధ్యత వహిస్తానని అన్నారు. కొంతమంది రాజకీయ శక్తులు దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలని అలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ప్రతి శనివారం రాత్రి తొమ్మిది గంటల నుండి 1:00 వరకు జరిగే భజన సత్సంగ కార్యక్రమాల విషయంలో పుష్పగిరి పీఠాధిపతి అభ్యంతరాలు తెలపగా అభిప్రాయ సేకరణ చేసే క్రమంలోనే ఈ విషయం భక్తుల వరకు చేరడంతో భక్తులు అపోహలకు గురయ్యారని అన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగానే ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆలయంలో జరిగే కైంకర్యాలు యధావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. దేవాలయాల విషయంలో రాజకీయం చేస్తున్న వారిపై సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే శ్రీ గణేష్ హెచ్చరించారు.



## తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దు

### ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది- మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, పార్థసారథి వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ , పార్థసారథి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. ధాన్యం తేమ శాతం 17% నుంచి 25% వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల దగ్గర్నుంచి ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మిల్లర్లు ఎవరైనా సరే తేమ శాతం ఎక్కువ ఉందని రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాల్లో వారితో పాటు మిల్లర్లు కూడా ఒకళ్ళు అందుబాటులో ఉండాలన్నారు. తేమశాతం పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. గత వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు గాని డబ్బులు రైతులు ఎకౌంట్లో పడేవి కాదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వస్తున్నామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. వర్షాలకు రైతులు కొంతమంది ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు.

# హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

## మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు-విచారణకు వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్



ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని

## ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..

# రాక్షస పాలన

## ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

# సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

కొండాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. అనంతరం హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.





# జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్ ప్రసాద్‌కి యాక్సిడెంట్

## తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం

## ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్‌ప్రసాద్‌కి గురువారం యాక్సిడెంట్ అయ్యింది. షూట్ నిమిత్తం కారులో రామ్‌ప్రసాద్ వెళ్తుండగా.. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న కారు సడన్‌గా బ్రేక్ వేయడంతో.. రామ్‌ప్రసాద్ కూడా కారుని సడన్‌గా ఆపాల్సి వచ్చింది. దాంతో వెనుక నుంచి అతని కారుని మరో వాహనం ఢీకొట్టడంతో.. రామ్‌ప్రసాద్ తన కారుతో ముందున్న కారుని ఢీకొట్టాడు. ఈ నేపథ్యంలో.. రామ్‌ప్రసాద్ కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే.. అతని కారు బాగా డ్యామేజ్ అయినట్లు తెలుస్తోంది. కారు ప్రమాదం తర్వాత రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా.. సిబ్బంది వచ్చి రామ్‌ప్రసాద్‌కి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనకి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరిది తప్పు? అనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.





# ఢిల్లీలో కొంత మెరుగు

## పెరుగుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.



# సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట..

# మహిళ మృతి

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది. తొక్కిసలాటలో తల్లీకొడుకు స్పృహ కోల్పోయారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి పరిస్థితి అదుపు తప్పింది. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా.. కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి అనేక వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది. పోలీసు అధికారులు బాలుడిని తీసుకొచ్చి, %జూ=% చేసే ప్రయత్నం చేశారు.

# సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

**మీరట్, డిసెంబర్ 5(తెలంగాణ వీణ):**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరఫున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు.

# రజాకార్లను తలపిస్తున్న రేవంత్ పాలన

## లంబాడీ హక్కుల పోరాట సమితి

## రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

ప్రజా పాలన పేరుమీద నయా రజాకార్ల రాజ్యం మళ్లీ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ చూపిస్తున్న జులుం చూస్తే స్పష్టంగా అర్థం అవుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. మీ దుర్మార్గమైన పాలనను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఏడాది కాలంగా మీరు చేస్తున్న దోపిడి చూస్తే ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది.. ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

## ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్

**శ్రీహరికోట, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగ మించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిటైలైట్లతో%ా%ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

# ధాన్యం కొనుగోలులు సాఫీగా సాగాలి

- ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
- నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు
- ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
- 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు
- సీఎం చంద్రబాబు వెల్లడి
- ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం సమీక్ష

**అమరావతి, డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. 1.51 లక్షల మంది రైతులకు రూ. 2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని



సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడింది.

# ఎస్సై హరీష్ ఆత్మహత్య ఘటనలో అదుపులోకి..యువతి

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

ములుగు జిల్లాలో ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్యలో ట్విస్ట్ చోటు చేసుకుంది. హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఏడు నెలల కిందట హరీష్‌కు ఓ యువతి అనుకోకుండా ఫోన్ చేయగా, మాటామాటా కలిసి.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ చాట్ చేసుకునేవారు. హైదరాబాద్లో చదువుకునే ఆమె వారంలో రెండు రోజులు వాజేడుకు వచ్చి ఉండి వెళ్లేది.. కొంతకాలానికి యువతి బ్యాగ్రౌండ్ వెరిఫై చేయగా.. తను వేరే వాళ్లతో చనవుగా ఉన్నట్లు హరీష్ గుర్తించాడు. దీంతో తన ప్రవర్తన నచ్చక దూరంపెట్టాడు ఎస్సై. ఆపై వేరే యువతితో పెళ్లికి సిద్ధమైయ్యాడు. విషయం తెలుసుకున్న యువతి తనను పెళ్లి చేసుకోవాలని హరీష్ వెంటపడింది. దీనికి హరీశ్ ఒప్పుకోకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతాననంటూ బెదిరించింది. అధికారులకు తెలిస్తే పరువుపోతుందని మనస్తాపంతో హరీష్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడి మృతికి ఆ యువతే కారణమంటూ హరీశ్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో, ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిసెంబర్ 2వ తేదీ ములుగు జిల్లాలోని ముళ్లకట్ట సమీపంలోని ఓ రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని వాజేడ్ ఎస్ఐ హరీశ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తొలుత ప్రచారం జరిగింది. ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలకు దారి తీసింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు విచారణ చేసి అసలు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.

# పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..

## తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

# బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి ధర్నా

**హైదరాబాద్,డిసెంబర్ 5 (తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్టేషన్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలు పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమయాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యేను కలువకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.




GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# భారత్, చైనా మధ్య దౌత్యచర్చలు

## సరిహద్దులో శాంతిపై ఏకాభిప్రాయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5(తెలంగాణ వీణ):**

సరిహద్దులో శాంతియుత పరిస్థితులు కొనసాగేలా చూడడమే ప్రధాన అజెండాగా భారత్?, చైనా దౌత్య చర్చలు జరిపాయి. ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు నియంత్రణ చర్యలు కొనసాగించాలని తీర్మానించాయి. గల్వాన్? ఘర్షణల నేపథ్యంలో ఇటీవల కుదిరిన బలగాల ఉపసంహరణ ఒడంబడిక అమలుపై రెండు దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. దిల్లీలో జరిగిన చర్చల అనంతరం భారత విదేశాంగ శాఖ ఈ విషయం వెల్లడించింది. 2020లో జరిగిన ఘర్షణలు, ఆ తర్వాత తలెత్తిన పరిణామాలపై భారత్?, చైనా ప్రతినిధులు చర్చించారు. ప్రస్తుతం రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపై సమీక్షించారు. శాంతియుత వాతావరణం కొనసాగాలే చూడడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తీర్మానించారు. ఈ చర్చలకు కొనసాగింపుగా భారత్?, చైనా ప్రత్యేక ప్రతినిధులు త్వరలోనే భేటీ కావాలని నిర్ణయించినట్లు విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది.

# రేపటి నుండి అల్ఫోర్స్ లో శ్రీ శతచండీ మహాయాగం

**కరీంనగర్ తెలంగాణ వీణ**

అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని తద్వారా శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి రుత్వికులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో రేపటి (06-12-2024) నుండి రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా మరియు శోభాయమానంగా నిర్వహింపబడే శ్రీ శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని తెలుపుతూ రేపటి నుండి అనగా తేది: 06-12-2024 నుండి 08-12-2024 వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.



## ఓపెనర్
## కేఎల్ రాహులే: రోహిత్ శర్మ

ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్‌కు టీమిండియా ఓపెనర్ ఎవరా? అనే సందిగ్ధతకు కెప్టెన్ రోహిత్ శర్మ క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహులే ఓపెనర్‌గా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. మిడిలార్డర్‌లో తాను బ్యాటింగ్ చేస్తానని వెల్లడించాడు. ఈ నిర్ణయం తనకు కష్టమైనా.. జట్టుకు అదే బెస్ట్ అని అభిప్రాయపడ్డాడు. ఆసీస్‌తో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్దమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ప్రారంభంకానున్న డే/నైట్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ పింక్ బాల్ మ్యాచ్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా సత్తా చాటాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రోహిత్ రాకతో ఓపెనర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. ఓపెనింగ్ స్లాట్‌పై క్లారిటీ ఇచ్చాడు. 'కేఎల్ రాహులే ఓపెనింగ్ చేస్తాడు. నేను మిడిలార్డర్‌లో ఏదొక స్థానంలో బ్యాటింగ్ చేస్తా. బ్యాటర్‌గా ఇది నాకు కష్టమే. కానీ జట్టుకు ఇదే బెస్ట్ ఆప్షన్. ఎలాంటి నిర్ణయమైనా జట్టు విజయం కోసమే తీసుకుంటాం. తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్-కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడారు. నా కొడుకును ఎత్తుకొని మరి వారి బ్యాటింగ్ చూశాను. రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అందుకే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదనిపించింది. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేం. పరిస్థితులను బట్టి మార్పులు ఉంటాయి. ఓవర్‌సీస్‌లో కేఎల్ రాహుల్‌కు మంచి రికార్డ్ ఉంది. జట్టులో కొనసాగేందుకు అతను పూర్తి అర్హుడు. తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధించడంలో రాహుల్ కీలక పాత్ర పోషించాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. పెర్త్ వంటి వికెట్‌పై నిలకడగా ఆడటం సులువైన పనికాదు. టీమ్ కాంబినేషన్‌ను మార్చాల్సిన అవసరం లేదనిపించింది. కెప్టెన్‌గా నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది జట్టు విజయానికి ఉపయోగపడాలి.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. తన సతీమణి రితికా సజ్దే ప్రసవ సమయంలో ఆమె పక్కనే ఉండేందుకు రోహిత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. నవంబర్ 15న రోహిత్ శర్మకు రెండో సంతానంగా కొడుకు పుట్టాడు. అతనికి అహాన్ అని పేరు పెట్టారు. శుక్రవారం మొదలయ్యే పింక్ బాల్ టెస్ట్‌లోనూ తొలి టెస్ట్ విజయ జోరును కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. భారత కాలమాన ప్రకారం ఈ మ్యాచ్ ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.


# సునీల్ గవాస్కర్ ఓ జోకర్..
## ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను ఉద్దేశించి ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లా మాట్లాడుతున్నాడని విమర్శించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్దమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో భారత్, ఆసీస్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి గవాస్కర్.. ఓ పత్రికకు రాసిన కాలమ్ వివాదాస్పదమైంది. రెండో టెస్ట్‌కు ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హాజెల్ వుడ్ దూరమవుతున్నాడని గవాస్కర్ పేర్కొన్నాడు. తొలి టెస్ట్ పరాజయంతో ఆసీస్ జట్టులో భయం అలుముకుందని ఈ కాలమ్‌లో ప్రస్తావించాడు. 'తొలి టెస్ట్ ఓటమితో ఆసీస్ జట్టు భయం అలుముకుంది. అందుకే ఆ జట్టు మేనేజ్‌మెంట్ కొందరి సీనియర్లపై వేటు వేసింది. తొలి టెస్ట్ మూడో రోజు హాజెల్ వుడ్ మాట్లాడిన మాటలతోనే అతన్ని జట్టులో నుంచి తప్పించనున్నారు. బౌలర్లు ఏం చేయలేరని, బ్యాటర్లే ఆసీస్‌ను రక్షించాలని అతను అన్నాడు. ఆ వ్యాఖ్యలతో ఆ జట్టులోని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. వాస్తవానికి హాజెల్ వుడ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదు. గతంలో టీమిండియా కూడా ఇలానే ఉండేది. ఇప్పుడు ఆసీస్‌లో అలా జరుగుతోంది.'అని పేర్కొన్నాడు. అయితే సన్నీ వ్యాఖ్యలపై ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో స్పందించాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్ చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లానే మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించాడు. అతని వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాడు. 'సునీల్ గవాస్కర్ ఇప్పుడు వినోద పరిశ్రమలో ఉన్నారని కొన్ని జట్లు అంటున్నాయి. ప్రస్తుతం ఆయన కామెంట్రీ ప్యానెల్‌లో సభ్యుడు. అలాంటి వ్యాఖ్యలను ఆయనకు వినోదాన్నిస్తే.. అదే కొనసాగించమనండి'అని పేర్కొన్నాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్‌పై ఆసీస్ మాజీ ఆటగాళ్లు కూడా విమర్శలు గుప్పించారు.



# చరిత్ర సృష్టించిన బరోడా జట్టు
## టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు
## 20 ఓవర్లలో 349 రన్స్‌తో రికార్డు


బరోడా జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌టైమ్ రికార్డ్ స్కోర్ నమోదు చేసింది. ఇండోర్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఇది అత్యధిక స్కోర్. బరోడా జట్టులో భాను పనియా(51 బంతుల్లో 5 ఫోర్లు, 15 సిక్సర్లతో 134 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. అభిమన్యు సింగ్ రాజ్‌పుత్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53), శివాలిక్ శర్మ(17 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 55), విష్ణు సోలంకి(16 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలు బాదారు. ఈ మ్యాచ్‌లో బరోడా బ్యాటర్లు ఏకంగా 37 సిక్సర్లు బాదారు. టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన జట్టుగానూ బరోడా చరిత్ర సృష్టించింది. సిక్కిం బౌలర్లలో టమంగ్, రోషన్ కుమార్ రెండేసి వికెట్లు తీయగా.. తరుణ్ శర్మకు ఓ వికెట్ దక్కింది. అనంతరం సిక్కిం నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 86 పరుగులే చేసి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బరోడా బౌలర్లలో నినద్ రత్వా, మహేష్ పితియా రెండేసి వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యు సింగ్ రాజ్‌పుత్ తలో వికెట్ తీసారు. సిక్కిం బౌలర్ రోషన్ కుమార్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టీ20 క్రికెట్‌లోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా చెత్త రికార్డ్ తన పేరిట లిఖించుకున్నాడు. అతను నాలుగో ఓవర్లు వేసి 81 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో అతను మోహిత్ శర్మ రికార్డ్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున మోహిత్ శర్మ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 73 పరుగులు సమర్పించుకున్నాడు.





# టీ20ల్లో రుతురాజ్ ఊచకోత..

ప్రస్తుతం భారత్‌లో దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతోంది. ఈ టోర్నీలో యువ ప్రతిభావంతులతోపాటు పలువురు వెటరన్ ఆటగాళ్లు కూడా ఆడుతున్నారు. సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ %u%20 ట్రోఫీలో 4 ఇన్నింగ్స్‌ల వైఫల్యం తర్వాత, రితురాజ్ గైక్వాడ్ సత్తాచాటాడు. 48 బంతుల్లో 202.08 స్ట్రైక్ రేట్‌తో 97 పరుగులు చేశాడు. అతను కేవలం 3 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. రితురాజ్ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ %u%20 ట్రోఫీలో రుతురాజ్ గైక్వాడ్ కేవలం 28 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. మహారాష్ట్ర తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన రితురాజ్ 4 సిక్సర్లు, 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో తాను ఫామ్‌లోకి వచ్చినట్లు రుతురాజ్ తెలియజేశాడు. అంతకుముందు ఆడిన 4 ఇన్నింగ్స్‌ల్లో రితురాజ్ 1, 19, 4, 2 పరుగులు మాత్రమే చేశాడు. 48 బంతుల్లో 97 పరుగులతో రితురాజ్ ఇన్నింగ్స్‌తో మహారాష్ట్ర 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. 232 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు, అయితే అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కడం లేదు. టీమ్ ఇండియా టీ20 టీమ్‌లో విపరీతమైన పోటి నెలకొంది. రుతురాజ్ గైక్వాడ్ ముందు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు రేసులో ఉన్నారు. సయ్యద్ ముస్తాక్ అలీలో అభిషేక్ శర్మ కూడా 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మిగతా వాళ్లలో రాహుల్ త్రిపాఠి(13) విఫలం అయ్యాడు. సిద్ధార్థ్ మాత్రే మెరుపు ఇన్నింగ్స్(19 బంతుల్లో 32) చేశాడు. ధన్‌రాజ్ షిండే(14 బంతుల్లో 32) ధనాధన్ బ్యాటింగ్‌తో ఆఖరి వరకు అజేయంగా నిలిచారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది.



## ఓటీటీలోకి అలియా భట్ జిగ్రా

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పింది బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## రష్మీక సినిమాకు స్టార్ హీరో వాయిస్


పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా . చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్. రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా-విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. గర్ల్‌ఫ్రెండ్‌కు సపోర్ట్ ఇస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీలో చికాగో బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో కనిపించనుంది. ఈ మూవీని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని తెరకెక్కిస్తున్నారు. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.



## ఆ అమ్మాయిలా పోరాడండి

### నాగచైతన్య వివాహంపై సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు. ఈ వీడియో షేర్ చేసిన సామ్.. 'ఈ అమ్మాయిలా పోరాడండి' అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.






Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written